ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
గురువారం 11 సెప్టెంబర్ 2025
పేజీలు : 10





# జర్నలిస్టులకు ఆరోగ్యం చాలా ముఖ్యం

- ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకం
- ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి
- జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి
- జిల్లా ఎస్పీ గాక్వాడ్ వైభవ్ రఘునాథ్
- ప్రయివేట్ ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు 40%రాయతి కల్పించాలి
- జిల్లా అధ్యక్షుడు పి.విజయ్ కుమార్

# స్వంత ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

- వినూత్న, నూతన కార్యక్రమాల తో స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించి ఆదర్శంగా నిలవాలి
- : రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య
- ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష



స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా వినూత్న ఆలోచనలు, పద్ధతులతో స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. కేంద్ర, రాష్ట్రాల నుండి వచ్చిన గ్రాంట్ ల తో పాటు అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

# ప్రాజెక్టులకు తగ్గిన ఇన్‌ఫ్లో



**ధరూరు/ఆత్మకూరు/దోమలపెంట/రాజోళి:** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో వరద మరింత తగ్గినట్లు పీజేపీ అధికారులు తెలిపారు. సోమవారం ప్రాజెక్టుకు 65 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. మంగళవారం రాత్రి 7 గంటల వరకు ప్రాజెక్టుకు వస్తున్న ఇన్‌ఫ్లో 45వేల క్యూసెక్కులకు తగ్గింది. విద్యుదుద్పత్తి నిమిత్తం 20,139 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 90 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 1,190 క్యూసెక్కులు, కుడి కాల్వకు 640 క్యూసెక్కులు ప్రాజెక్టు నుంచి మొత్తం 22,059 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 9.029 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా.. జూరాల ఎగువ, దిగువలో 12 యూనిట్ల ద్వారా విద్యుదుత్పత్తి చేపట్టినట్లు ఎస్ఈ శ్రీధర్ తెలిపారు. రెండింటిలో కలిసి ఇప్పటి వరకు 632.233 ఎంయూ విజయవంతంగా విద్యుదుత్పత్తిని చేపట్టామన్నారు. శ్రీశైలం జలాశయంలో మంగళవారం 883.6 అడుగుల నీటిమట్టం వద్ద 207.8472 టీఎంసీల నీటి నిల్వ ఉంది. జూరాలలో విద్యుదుత్పత్తి చేస్తూ 20,139, సుంకేసుల నుంచి 30,884 మొత్తం 51,023 క్యూసెక్కులఇ ఇన్‌ఫ్లో ఉంది. ఎడమగట్టు భూగర్భ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 35,215, ఏపీ జెన్‌కో పరిధిలోని కుడిగట్టు కేంద్రంలో ఉత్పత్తి చేస్తూ 30,884 మొత్తం 66,199 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా 32,000, హెచ్ఎన్ఎస్ఎస్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2,824, ఎంజికెఎల్ఐకు 1,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

**సుంకేసులకు 43 వేల క్యూసెక్కులు**

రాజోళి: సుంకేసుల డ్యాంకు మంగళవారం ఎగువ నుంచి 43,450 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. 9 గేట్లను ఒక మీటర్ మేర తెరిచి 39,708 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

# భండారి శాంతికుమార్ కు ఘన స్వాగతం

**పార్టీ కార్యకర్తలు అభిమానుల ఉత్సాహంతో ఉరకలేసిన వేడుక**

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పాలమూరు జిల్లా కేంద్రం ఒక చారిత్రక ఘట్టానికి వేదికగా మారింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భండారి శాంతికుమార్ జిల్లా కేంద్రాన్ని తొలిసారిగా సందర్శించగా, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు ఘన స్వాగతం పలికారు. జడ్చేర్ల వద్ద ఘన స్వాగత కార్యక్రమం నిర్వహించారు. అక్కడి స్థానిక బీజేపీ నాయకులు పూల వర్షంతో శాంతికుమార్ ను ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం, పిస్తా హౌస్ నుండి బీజేపీ కార్యాలయం వరకు బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ పార్టీ శక్తిని, యువతలో ఉన్న స్ఫూర్తిని ప్రతిబింబించింది. ర్యాలీ మార్గమధ్యలో, చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు సమర్పించి, అనంతరం ఎస్సీ మోర్చా నేతలతో కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు తెలంగాణ చౌరస్తా వద్ద, కార్యకర్తలు, అభిమానులు శాంతికుమార్ కు గజమాలలు, పగిడి, ఖడ్గం అందించి ఆయనకు ఘన సత్కారం నిర్వహించారు. అక్కడి నుంచి పార్టీ కార్యాలయం దాకా ర్యాలీ మంగళ వాయిద్యాలు, వేద శ్లోకాల నడుమ సాగింది. పార్టీ కార్యాలయంలోకి చేరుకున్న శాంతికుమార్ ను జిల్లా మరియు మండల నాయకులు భుజాలపై మోసుకుంటూ లోపలికి



తీసుకెళ్లారు. అనంతరం పూజా కార్యక్రమం అనంతరం, కార్యకర్తలు, అభిమానులు, క్రీడా సంఘాల ప్రతినిధులు కలిసి శాంతికుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పాలమూరు బీజేపీ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది. పార్టీ బలాన్ని, కేడర్ ఉత్సాహాన్ని ఇది మరింత ఉత్సాహభరితంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన వేళగా పార్టీ నాయకత్వ వర్గం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పడకుల బాలరాజు, ఎగ్గని నర్సిముల, సుదర్శన్ రెడ్డి, అయ్యపు రెడ్డి, నంబి రాజు, ఆంజనేయులు, రమేష్, బుచ్చిరెడ్డి, వెంకటయ్య, సుధీర్ రెడ్డి, మఠం మయుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 15 వ ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ సి పి రాధాకృష్ణన్ గారికి హార్దిక శుభాకాంక్షలు

**చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య**





**చిన్నంబావి,మండలం సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ భారతదేశ 15 వ ఉపరాష్ట్రపతి గా ఎన్నికైన గౌరవనీయులు సిపి రాధాకృష్ణన్ గారికి చిన్నంబావి మండల ప్రజల తరపున హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు. సిపి రాధాకృష్ణన్ గారి అసలు పేరు చంద్రాపురం పొన్న స్వామి రాధాకృష్ణన్. ఈయన 1957 లో తమిళనాడులో జన్మించారు. 16 ఏళ్ల వయసు నుంచే ఆర్ఎస్ఎస్, జన్ సంగ్లె సంఘాలలో పని చేశారు. 1998 - 99 సంవత్సరంలో కోయంబత్తూరు నుంచి బిజెపి పార్టీ తరఫున ఎంపీగా గెలుపొందారు. 2004- 2014- 2019 పోటీ చేసి ఓడిపోయారు. 2004-07 వరకు తమిళనాడు బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2023లో జార?ండ్ గవర్నర్ గా ఎంపికయ్యారు. 2024 లో తెలంగాణ గవర్నర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. 2024 జులైలో మహారాష్ట్ర గవర్నర్ గా ఎన్నికయ్యారు. సిపి రాధాకృష్ణన్ గారికి ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉంది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు బీసీ సామాజిక వర్గానికి చెందిన సిపి రాధాకృష్ణన్ గారు నీతి నిజాయితీ నిబద్ధతకు మారుపేరు లాంటి వ్యక్తి అని గమనించి బిజెపి పార్టీ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బిజెపి పార్టీ ప్రకటించడం చాలా సంతోషకరం. ఎలాంటి సమస్యలైనా సామరస్యంగా అలవోకుగా పరిష్కారం చేసే నైపుణ్యం ఉన్నది. తగవులు పెట్టకుండా సమస్య పరిష్కారం చేస్తాడన్న వ్యక్తిగా ప్రసిద్ధి ఉంది అని బిజెపి పార్టీ గుర్తించి ఉపరాష్ట్రపతిగా అభ్యర్థిని ప్రకటించడం చాలా సంతోషకరమని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యధిక ఓట్లతో సిపి రాధాకృష్ణన్ గారు గెలవడం సంతోషకరమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సిపి రాధాకృష్ణన్ గారికి మరియు బిజెపి పార్టీకి చిన్నంబావి మండల ప్రజల తరపున చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూ విముక్తి కొరకు పోరాడిన వీరనారి సాకలి ఐలమ్మ

నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్

ఘనంగా సాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**అచ్చంపేట సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** భూ విముక్తి కోసం.. భూస్వాములతో పోరాడి భూ సమస్యల పరిష్కారాలను సాధించుకున్న వీరవనిత చాకలి ఐలమ్మ అని గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ 40 వర్ధంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట బస్టాండ్ ముందర ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మాట్లాడుతూ మహిళలు చాకలి ఐలమ్మ ను ఆదర్శవంతంగా తీసుకొని సమాజంలో ముందుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. భూస్వాములు పెత్తందారుల ఆధిపత్యాన్ని.



సాగనివ్వకుండా భూ విముక్తి కొరకు సాయుధ పోరాటం కొనసాగిస్తూ, తమ హక్కులను సాధించుకున్న వీరనారి చాకలి ఐలమ్మ అని రాజేందర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంతటి మల్లేష్ రజిత, ఉమామహేశ్వర చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, గోపాల్ రెడ్డి, కాశన్న యాదవ్ నాయకులు తదితరులు ఉన్నారు

# యూరియా గోస ప్రభుత్వానికి పట్టదా..

తెలంగాణ ప్రజలు కెసిఆర్ వెంటే ఉన్నారు

6 గ్యారంటీలు కాంగ్రెస్ ఇచ్చిన420 హామీలను నిలదీయండి

అచ్చంపేట ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

అమ్రాబాద్ మండలంలో గులాబీ శ్రేణుల ఆత్మీయ సమ్మేళనం

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో.. రైతులు యూరియా దొరకక గోస పడుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి బాధ్యత లేదా అచ్చంపేట ఇంచార్జ్ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలంలో ఎంకే ప్యాలెస్ లో ఏర్పాటుచేసిన బి ఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళానికి ముఖ్యఅతిథిగా మర్రి జనార్దన్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కెసిఆర్ వెంటే ఉన్నారని తద్వారా మళ్ళీ తెలంగాణ సీఎం గా కెసిఆర్ ఏ ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. అదేవిధంగా కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోలో ఆరోగ్యారెంటీలతోపాటు అమలకు అసాధ్యం కానీ 420 హామీల గురించి ప్రజల్లోపల బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా లోకల్ బాడీ ఎన్నికల్లో కార్యకర్తలు



నాయకులు సమన్వయంతో పనిచేసి ఉమ్మడి అమ్రాబాద్ మండలాల్లో గులాబీ జెండాను ఎగరవేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలకు గాని నాయకులకు గాని ఏ లాంటి ఇబ్బందులు, సమస్యలు ఎదురైన తన దృష్టికి తీసుకొని వస్తే అన్ని సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నాలు కొనసాగిస్తానని ఈ సందర్భంగా కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోకల మనోహర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎద్ల నరసింహ గౌడ్, అమ్రాబాద్ మండల నాయకులు రవీందర్ రెడ్డి, కేశవులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

- విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** గురుకుల పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని విద్యార్థులు మాత్రం బాగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ బుద్దారం గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల విద్యార్థినులకు ఎలుకలు కరిచాయనే అంశం పై కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. ఎలుకను చూశాము కానీ అది మాకు కరిచిందని అనుకోవడం లేదని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. అనుమానం వ్యక్తం చేయడంతో ఆర్.బి.ఎస్.కే మెడికల్ డాక్టర్ ముందస్తు చర్యగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టి.టి. ఇంజెక్షన్లు ఇప్పించడం జరిగిందని మాకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ దృష్టికి విద్యార్థులు చెప్పారు. ఏడుగురు విద్యార్థులు ఒకే గదిలో పడుకున్నారా అని కలెక్టర్ ప్రశ్నించగా లేదు ముగ్గురు ఒక గదిలో మరో నలుగురు వేరే గదుల్లో పడుకున్నామని అదికూడా మంచాలపైనే పడుకున్నట్లు విద్యార్థులు సమాధానం ఇచ్చారు.



గురుకుల పాఠశాలకు ప్రహరీ గోడ అవసరమని, అదేవిధంగా సెప్టిక్ ట్యాంకు నిర్మిస్తే బావుంటుందని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకునేందుకు తరగతి గదిలో కొన్ని ప్రశ్నలు బోర్డు పై ఇచ్చి సమాధానం రాబట్టారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా పాఠ్యాంశం చెప్పారు. గురుకుల పాఠశాలలో అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని కానీ తల్లిదండ్రులకు, గురుకుల పాఠశాలకు మంచిపేరు తెచ్చేవిధంగా బాగా చదువుకోవాలని కలెక్టర్ సూచించారు.

## జిల్లా ఉత్తమ టీచర్లకు ఆలయ కమిటీ సభ్యులు సన్మానం.



**పెబ్బేరు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి ):**వనపర్తి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనటువంటి శ్రీ దొడ్ల దయానంద్ మరియు డి చిన్న రాములు శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి పెబ్బేరు ఆలయ కమిటీ తరఫున ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వడ్డె ఈశ్వర్ అన్నదాన కమిటీ అధ్యక్షులు కె శ్రీనివాస్ గౌడ్ ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన చారి కమిటీ సభ్యులు ఉన్న శ్రీనివాసులు హనుమంత్ రెడ్డి , గుర్రం రాజు ధరూర్ శ్రీను ,ప్రదీప్ కుమార్ గౌడ్ గారు, బాలవర్ధన్ అనిల్ కుమార్ గౌడ్, బాల గౌడ్ గారు, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు



**దామరగిద్ద సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దామరగిద్ద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు గోపాల్ జోషి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కొంగు నడుము చుట్టి చేత కొడవలి పట్టి దొరల గుండెల్లో అగ్ని రవ్వలను రగిలించిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరికో ప్రేరణగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనల ఎగిసిపడేలా చేసిన చాకలి ఐలమ్మకు తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. అనంతరం ఎస్ఐ రాజు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బక్క నరసప్ప మాజీ ఎంపీపీ వెంకటప్ప టీచర్ గోపాల్ సిపిఎం మహిపాల్ రజక సంఘం మండల అధ్యక్షులు జోషి సిపిఎం కనకిరెడ్డి మాజీ ఎంపీటీసీ వెంకట్ రాములు ఆర్ఎంపీ ఖాజామియా మాజీ కో ఆప్షన్ నెంబర్ నీలి మాణికప్ప రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో కి కృష్ణారెడ్డి



బిఆర్ఎస్ పార్టీలోకి రండి

అందరూ కలిసికట్టుగా పనిచేద్దాం

బాసు హనుమంత నాయుడు

**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 10:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుని కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి రావాలంటూ కృష్ణారెడ్డి వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి బిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,ఈనెల 13వ తేదీన గద్వాలకు కేటీఆర్ వస్తున్న నేపథ్యంలో పార్టలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు,డి.శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు, వీరేష్,ఎస్.రాము,బాసు గోపాల్,శ్రీ రాములు, సామెలు, అంజి,చిన్న యాదవ్,గోవర్ధన్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వంత ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

- వినూత్న, నూతన కార్యక్రమాల తో స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించి ఆదర్శంగా నిలవాలి

: రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

-బి- ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష






**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా వినూత్న ఆలోచనలు, పద్ధతులతో స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. కేంద్ర, రాష్ట్రాల నుండి వచ్చిన గ్రాంట్ ల తో పాటు అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఎం.రమేష్ రమేష్, సంకిపల్లి సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, నాగర్ కర్నూల్ కలెక్టర్ బధావత్ సంతోష్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, గద్వాల కలెక్టర్ బి. ఎం సంతోష్, నారాయణ పేట అదనపు కలెక్టర్ రెవెన్యూ లు జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళు ,, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదల అయిన నిధులు, వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొట్ట మొదటగా రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థలు స్వయం పాలన సంస్థలు అని, స్థానిక సంస్థలు పరిపుష్టం చెంది ప్రజలకు సమర్థంగా వసతులు, సేవలు కల్పించాలని, ఇందుకు స్థానిక సంస్థల అధికారులు మంచి అవకాశంగా భావించి అంకిత భావంతో సేవలు అందించాలని కోరారు. సమాజ మార్పుకు, సమాజ చైతన్యం కు కృషి చేయాలని అన్నారు. ఘన, ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులు అవలంబించి మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ ఆదర్శంగా రూపొందాలని సూచించారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణలో మధ్య ప్రదేశ్ ఇండోర్ లో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులు ఫైనాన్స్ కమిషన్ అధ్యయనం చేస్తుందని తెలిపారు గ్రామ పంచాయతీ లు తడి,పొడి చెత్త ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసి మహిళా సంఘాల ద్వారా విక్రయించ వచ్చని, తద్వారా ఆదాయంతో పాటు, భూ సారం తగ్గుతుందని అన్నారు. చికెన్ వ్యర్థాలు మూడు, నాలుగు పంచాయతీ లు కలిపి క్లస్టర్ లాగా టెండర్ వేసి వచ్చిన ఆదాయం ను జనాభా ఆధారంగా పంచుకోవచ్చని తెలిపారు. సోలార్ ఎనర్జీ ద్వారా కూడా ఖర్చు తగ్గించవచ్చని అన్నారు . ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. కొత్త గ్రామ పంచాయతీలుగా మారిన తండాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ ను వినియోగిస్తే కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రయోగాత్మకంగా చిన్న గ్రామ పంచాయతీలలో సోలార్ విద్యుత్ విధానాన్ని అమలు చేస్తూ, క్రమంగా అన్ని స్థానిక సంస్థలకు విస్తరించాలని అన్నారు. అదేవిధంగా నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సమీక్షా సమావేశం లో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నా రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ పురాతనమైనది.రాజీవ్ గాంధీ 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా అధికారాలు బదలాయించి వికేంద్రీకరణ చేశారని అన్నారు. గ్రామ పంచాయతీ,మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ మూడంచెల వ్యవస్థ ఏర్పాటు జరిగిందని అన్నారు. జి.పి.కి కేంద్రం నుండి నేరుగా నిధులు వస్తున్నాయి అన్నారు. ప్రణాళిక ప్రకారం నిధులు ఖర్చు చేయాలని అన్నారు. గ్రామం లో అవసరాలు ఎన్ని తీరాయి. ఇంకా ఏమి చేయాలి గ్రామం కు మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. ప్రాధాన్యత ప్రకారం నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. లిఏం.ఎల్.సి కూచు కుల్ల దామోదర్ రెడ్డిలి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల్లో కొత్త మండలాలు, గ్రామాలు ఏర్పాటు కావడం జరిగిందని అన్నారు చాలా చోట్ల భవనాలు,సిబ్బంది లేరని తెలిపారు. సీనరేజ్, స్టాంపు డ్యూటీ రాష్ట్ర ప్రభుత్వానికి పోతున్నట్లు, స్థానిక సంస్థలకు రావటం లేదని అన్నారు.జి.పి.లకు నిధులు రావాలని తెలిపారు. కమీషన్ సభ్యులు సంకిపల్లి సుధీర్ రెడ్డిలి మాట్లాడుతూ 500 జనాభా ఉన్న తండాలను జి.పి.లు గా గత ప్రభుత్వం చేయడం జరిగిందని, ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల లో పని చేస్తున్న అనుభవం ఉన్న అధికారులు స్థానిక సంస్థల ఆదాయ వనరులు పెంచేందుకు తమ సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ కాత్యాయని, మహబూబ్ నగర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నాగర్ కర్నూల్ స్థానిక సంస్థల కలెక్టర్ దేవ సహాయం,వనపర్తి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ యాదయ్య ,గద్వాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, ఉమ్మడి జిల్లా జడ్.పి.సి ఈ ఓ.లు, డి.పి.ఓ.లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, ఎం.పి.డి. ఓ.లు, ఎం.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## ఆలయానికి పడిపూజ సామాగ్రి విరాళం



**పెబ్బేరు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి ):**శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి ఆలయంలో “2023బి24” వ సంవత్సరం చివరి బ్యాచ్ గా ఉన్న కె.హనుమంత్ రెడ్డి గురుస్వామి, జి.బాలవర్ధన్ గురుస్వామిబిలి ఆధ్వర్యంలో శబరిమల ఇరుముడి కార్యక్రమానికి మిగులుబాటుగా ఉన్న 60,000/- రూపాయలతో.... ఏబి10,000/- రూపాయలు సుంకులమ్మ దేవాలయానికి విరాళాలుగా ఇచ్చి....మిగతా 50,000/- రూపాయలతో పాటు అదనపుగా హనుమంత్ రెడ్డి గురుస్వామి 5000/- రూపాయలు కలిపి మొత్తం 55,000/- రూపాయలు గల పడిపూజ సామాగ్రిని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్(గురుస్వామి), అన్న ప్రసాద వితరణ చైర్మన్ కర్నాటి. శ్రీనివాస్ గౌడ్(గురుస్వామి), పున్న శ్రీనివాసులు (గురుస్వామి), ధరూర్ శ్రీనివాసులు(గురుస్వామి), ఆలయ అర్చకులు గోవర్ధనా చారి(గురుస్వామి), బుజ్జి (గురుస్వామి) మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరాలకు స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ జీవితం



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 10: (ప్రజా జ్యోతి):** మహమ్మదాబాద్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతిని భాజపా నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు శరత్ కుమార్ రెడ్డి మండలాధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారీ చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.అణగారిన వర్గాల వారి హక్కుల కోసం వీరోచితంగా పోరాడిన దీరావనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసిన విప్లవ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కురువ కృష్ణ,కాశినాథ్,పవన్, నవీన్,హరి ప్రసాద్,గిరిజన నాయకులు. రమేష్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వల్పంగా పెరిగిన ఉల్లి ధరలు..



దేవరకద్ర సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి మండల కేంద్రంలో స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో బుధవారము ఉల్లి ధరలు కాస్త స్వల్పంగా పెరిగినట్లు అధికారులు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి రైతులు పండించిన ఉల్లిని మార్కెట్ యార్డ్ కు విక్రయించడానికి తీసుకొని వచ్చారు. అక్కడ అధికారులు ఉల్లికి తూకాలు వేయగా గరిష్ట ధర 1650, కనిష్ట ధర వెయ్యి రూపాయలు పలికిందని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమానులు విశ్వనాథం బుచ్చిబాబు ఆంజనేయులు సుదర్శన్ నరేందర్ రఘు తిరుపతయ్య భాస్కర్ నర్సింలు అధికారులు రైతులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

టీయూసీఐ డిమాండ్

జిల్లా కార్యదర్శి బోయిన్పల్లి రాము




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** నారాయణ పేట్ జిల్లా గ్రామ పంచాయతీ లలో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి వాటిని వెంటనే విడుదల చేయాలనీ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ అనుబంధం) నారాయణ పేట్ జిల్లా అధ్యక్షకార్యదర్శి లు ఎదిరింటి నర్సిములు, బోయిన్ పల్లి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు చాలీ చాలని వేతనాలు నెలకు కేవలం తొమ్మిది వేల ఐదు వందలు మాత్రమే ఇస్తున్నారు. అవి కూడా రెగ్యులర్ గా ఇవ్వకుండా బడ్జెట్ లేదనే సాకుతో పెండింగ్ లో పెడుతున్నారు. దింతో కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రభుత్వం వారితో పని చేపించుకొని వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. కార్మికులకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే ప్రతినెల ఖాతాలో కి వేతనాలు వేస్తామని ఇప్పటి వరకే మూడు దాపాలుగా అకౌంట్ బుక్కులు, ఆధార్ కార్డులు సేకరించారు అయినా వేయడం లేదు. దింతో పాటు కార్మికులకు జీవో ఆరవై ప్రకారం జీతాలు పెంచాలని, పిఎఫ్ ఈఎస్ఐ, గ్రాట్యూట్ చట్టాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 51 రద్దు చేయాలని, అందర్నీ పర్మిట్ చేయాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ప్రమాద మరణానికి 10 లక్షలు ఇవ్వాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, ముఖ్యంగా వెంటనే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని లేని యెడల కార్మికులు నారాయణ పేట్ జిల్లా వ్యాప్తంగా ఆందోళన బాట పడతారని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడము సరికాదు..

వ్యక్తిగత విషయం వల్లనే నరసింహారెడ్డి జైలుకి వెళ్లారు..




**దేవరకద్ర సెప్టెంబర్ 10 ప్రజాజ్యోతి** స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారము మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. దేవరకద్ర మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి ఒక ఫ్లాట్ విషయంలో ఒక దళితున్ని నిట్ట నిలువునా మోసం చేసి సాక్షాదారలతో దొరికిపోయి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో జైలుకు పోవడం జరిగింది. ఈ విషయాన్ని పక్కదో వ పెట్టి స్థానిక ఎమ్మెల్యే నే కావాలని కేసులో ఇరికించారని బి ఆర్ ఎస్ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉన్నదని వారు విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే స్థానిక ఎమ్మెల్యే పై విమర్శలు చేయడము ఇది సరైన పద్ధతి కాదని నాయకులు అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ఎంతో అవినీతికి పాల్పడ్డారని నేడు నీతులు చెప్పడం ఇది ఎంతవరకు సమంజసం అని నాయకులు ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులపై మాజీ ఎమ్మెల్యే హయంలోనే ఎక్కువ అవినీతి జరిగిందని నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకుడు జైలు నుంచి బయటకు రాగానే మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలు నాయకులు స్వాగతం పలకడం విడ్డూరంగా ఉన్నదని వారు విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలోనే వంద పడక ల ఆసుపత్రి నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయని అలాగే కోర్టు భవనం పనులు కూడా జరుగుతున్నాయని నాయకులు తెలిపారు. ఇకముందు స్థానిక ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని లేనిపక్షంలో వారికి చదమగీతం పాడక తప్పదని నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాంత్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి, దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఫారుక్ అలీ, కొండ అంజన్ కుమార్ రెడ్డి, రాంపండు, ఆది హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాలస్వామి, బాల్ రాజు, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆర్థిక సహాయం

మానవసేవే,మాధవసేవ అనే నినాదంతో పిల్లలకు సహాయం



**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 10:జోగులాంబ** జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో ఇటీవల చేపలు పట్టడానికి వెళ్లి రిజర్వాయర్ లో మునిగి మరణించిన రాముడు సంధ్య, వారిద్దరు చనిపోవడంతో పిల్లలు అనాధలుగా అయ్యారు బుధవారం గద్వాల మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో జర్నలిస్టు రామాంజనేయులు ఆధ్వర్యంలో చిన్నారులకు దాతల ద్వారా సేకరించిన 28,000 నగదు, నిత్యావసర సామాగ్రి బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,ఇలాంటి కార్యక్రమాల్లో మాంజనేయులు అనేకమంది అభాగ్యులకు అండగా నిలుస్తూ వారిని ఆదుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అలాగే డీలర్ పద్మా రెడ్డి, రైస్ మిల్ శ్రీనివాసులు ఫోటోగ్రాఫర్ శేఖర్ ఒక్క బియ్యం ప్యాకెట్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి,పద్మా రెడ్డి,సీనియర్ జర్నలిస్టు ముకుందరావు, ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ, ఫోటోగ్రాఫర్ శేఖర్,మీనిగ ఆంజనేయులు,పాముల నాగరాజు, గోపాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితుల కానుకుర్తి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రం

- భూ నిర్వాసితుల కానుకుర్తి గ్రామ కమిటీ



**దామరగిద్ద సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** మక్తల్ నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్నా సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణం కోసం ఈ ప్రాంత రైతుల జీవితాలు బాగుపడాలని ఉద్దేశంతో మా భూములను స్వచ్ఛందంగా మనస్ఫూర్తిగా ఇస్తూ ఎకరానికి 20 లక్షల రూపాయలు తీసుకోవడానికి ఒప్పుకుంటున్నాం అని భూనిర్వసితుల కానుకుర్తి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తిరుపతయ్యకు వినతి పత్రం అందించారు. అనంతరం భూ నిర్వాసితుల కార్యదర్శి మొగులప్ప మోహన్ మాట్లాడుతూ ఆనాడు నారాయణపేట పబ్లిక్ మీటింగ్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టులను అడ్డుకోవద్దని భూములు కోల్పోతున్న రైతులకు అవసరమైతే ఎకరానికి 20 లక్షల రూపాయలు ఇస్తామన్నందుకు రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టులో నష్టపరిహారం ఎకరానికి 20 లక్షలకు పైగా ఎంత పెరిగినా ఆ పెరిగిన మొత్తాన్ని మాకు ఇప్పించగలరని తహశీల్దార్ తిరుపతయ్య కు 31మంది కానుకుర్తి రైతుల దరఖాస్తు పత్రాలను అందించారు. ఇట్టి కార్యక్రమంలో కానుకుర్తి భూ నిర్వాసితులను కార్యదర్శి మొగులప్ప మోహన్ రైతులు ఉన్నారు.

## మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన:

జిల్లా (ఇడిఎం )మేనేజర్ విజయ్ కుమార్

మీసేవ నిర్వాహకులు ప్రజల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్** 10:బుధవారం రోజు మద్దూరు మండలంలో ఉన్న మీ సేవలను ఈ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రాల్లో అధిక రుసుములకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మీసేవ కేంద్రాలకు వివిధ పనులపై వచ్చిన వినియోగదారులను అందుతున్న సేవలపై ఆరా తీశారు. మీ సేవ కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యకళ పాలను పరిశీలించారు.మీ సేవ కేంద్రాలు పారదర్శకంగా పనిచేయాలని,నిబంధనలు అతిక్రమించి అధిక వసూళ్లకు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరులకు స్పష్టంగా కనిపించేలా పౌర సేవలు,చార్జీలను ప్రదర్శించాలని సూచించారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు ప్రభుత్వం మార్గదర్శకాలు పాటించాలన్నారు. అనధికార ప్రదేశాల్లో మీ సేవ కేంద్రం నడపవద్దని ఆదేశించారు.మీ సేవ కేంద్రం ఎక్కడ మంజూరు అయితే ఆ ప్రదేశంలోనే నడపాలన్నారు.లేనియెడల ఆ మీసేవ కేంద్రంపై చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ రామ్మోహన్ మద్దూరు మండలం మీసేవ నిర్వాహకులు కమ్రుద్దీన్, రామ్ గోవిందు,ఖాసిం,గంగాధర్, నవీన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

:కేయం నారాయణ

అండర్ 14,17 మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 10:( ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ఎస్ నంచర్ల లో ఎస్జిఎఫ్ 69వ మండల స్థాయి వాలీబాల్ పోటీలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే యం నారాయణ మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేయం నారాయణ విద్యార్థి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. సామర్థ్యాలను మెరుగుపరుచుకుంటూ విజయ బావుటా ఎగురవేయాలని అన్నారు. క్రీడల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం లభించి శరీరం దృఢంగా తయారవుతుందని తెలిపారు. ఎస్జిఎఫ్ 69 వ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో భాగంగా నంచర్ల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్ అండర్ 14,17 బాలుర, బాలికల టోర్నమెంట్ లో భాగంగా 11 బాలికల టీం లు, 9 బాలుర టీం లు పోటీలలో పాల్గొన్నారు బాలుర మరియు బాలికలు కలిపి 20 టీం లు ఎజిఎఫ్ పోటీలలో పాల్గొన్నాయి. అండర్ 14 బాలుర విభాగంలో మహమ్మదాబాద్ బాయ్స్ మొదటి



స్థానం, జెడ్ పి హెచ్ ఎస్ నంచర్ల రెండవ స్థానం మరియు బాలికల విభాగంలో ప్రథమ స్థానం గురుకుల నంచర్ల జెడ్పిహెచ్ఎస్ జూలపల్లి రెండో స్థానంలో నిలిచారు.అండర్ 17 బాలుర విభాగంలో మొదటిస్థానం మహమ్మదాబాద్ బాయ్స్,రెండవస్థానం జెడ్ పి హెచ్ ఎస్ నంచర్ల రెండవస్థానం. బాలికల విభాగంలో మొదటి స్థానం గురుకుల నంచర్ల, రెండవ స్థానం జెడ్పిహెచ్ఎస్ జూలపల్లి నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం సురేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పిడి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్లాబీన్ అహ్మద్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెగువకు మారుపేరు చిట్యాల ఐలమ్మ

మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య

**కల్వకుర్తి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. జిల్లెల్ల గ్రామ రజక సంఘం అధ్యక్షులు ఎముక రవి ఆధ్వర్యంలో ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి వేడుకలకు సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పి. పాండు గౌడ్, సెక్రెటరీ తిరుపతి గౌడ్ , మాజీ వార్డ్ మెంబర్ కె.రవి గౌడ్, జి.పాండురంగారెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య మాట్లాడుతూ భూమి, భుక్తి విముక్తి కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన యోధురాలు అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ఆమె దిక్సూచి అని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముక్కవోని ధైర్యంతో నడిపించి ,బడుగు బలహీన వర్గాలలో ఐక్యతను, చైతన్యాన్ని నింపిన మహనీయురాలన్నారు. జమీందార్,



దేశ్ముఖ్ పెట్టుబడుదారులను తరిమికొట్టి దున్నేవాడిదే భూమి అని గొంతెత్తి చాటిందన్నారు. ఆమె ఆశయ సాధన, లక్ష్యం నేటి యువతకు ఆదర్శప్రాయమని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్లు జి.మహేందర్ స్థానిక నాయకులు ముత్యాల రమేష్, చి. మల్లయ్య , బీరయ్య, సాయి, పి. శ్రీశైలం, సత్యనారాయణ, సత్తయ్య, నాగరాజు, శ్రీను , రజక సంఘం నాయకులు ఎ.గణేష్ , ఎ.మల్లికార్జున్, ఏ .ఈదమయ్య, ఏ.రామకృష్ణ, పి.వెంకటేష్,పి. రామ స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

పదిమంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన ఎంఈఓ బృందం

**(ప్రజా జ్యోతి) సెప్టెంబర్/10/2025/** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కారాల్లో భాగంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలంలోని ఆయా పాఠశాల 10 మంది ఉపాధ్యాయులు ఎంపిక అయినట్లు మండల విద్యాధికారి నిజాముద్దీన్ తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల కృష్ణలో బుధవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎంఈఓ నిజాముద్దీన్ మరియు క్లస్టర్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు ముందుగా ముఖ్య అతిథులుగా వచ్చిన తాసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై, ఎంఈఓ ఉపాధ్యాయ బృందం సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం సమావేశాన్ని నిర్వహించి మండలంలో ఆయా పాఠశాలలో ఉత్తమ బోధన సామర్థ్యాన్ని చూపించిన కురుమన్న



ముడుమాల్ పాఠశాల, జి నాగరాజ్ కృష్ణ , టి రేణుక కృష్ణ, శరణప్ప హిందూపూర్, ఎండి కాసిం అలీ కున్ని, పి శ్రీనివాసులు గుడెబల్లూర్, పద్మ హిందూపూర్, శోభారాణి గుడిబల్లూర్, గంగాధర్ గుర్జాల, కళ్యాణి గుడెబల్లూర్ పాఠశాలల ఉపాధ్యాయులను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక ఎంపికయ్యారు, ఎంపికైన ఉపాధ్యాయులను ఇచ్చి పూలమాలలతో సన్మానించినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, గణేష్ సింగ్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు దండు శేఖర్, నాయకులు అజయ్ కుమార్, శివరాజ్, అనిల్ కుమార్ ఉపాధ్యాయులు సూర్యకాంత్, షాహీన్, నాగభూషణ్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్10:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రజావాణి గదిలో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ, పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారులు,ఉద్యోగులు,రజక సంఘం జిల్లా నాయకులు,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిడుగు పడి ముగ్గురు మృతి

మరో నలుగురికి గాయాలు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 10:**పిడుగు పడి ముగ్గురు మృతి చెందడంతో తీవ్ర విషాదం నెలకొంది వివరాల్లోకి వెళితే జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలం భూమ్ పురం గ్రామంలో బుధవారం సాయంత్రం 3 గంటల సమయంలో ఉరుములు, గాళ్ళతో వర్షం కురిసింది భూమ్ పూర్ గ్రామానికి చెందిన తిమ్మప్ప అనే రైతు పొలంలో సిడి పత్తి చేస్తున్న కూలీలు ఆ కూలీలు వర్షం వస్తుందని వేప చెట్టు కిందికి వెళ్లడం జరిగింది.ఆవేప చెట్టు మీదనే పిడుగు పడటంతో ముగ్గురు వ్యక్తులు అక్కడే మృతి చెందడం జరిగింది. మృతి చెందిన వ్యక్తులు సర్వేష్ (19 ) పార్వతి(28) పులికల్ గ్రామానికి చెందిన సౌభాగ్యమ్మ( 45 )వీరిని హుటాహుటిన ఐజాలో ప్రైవేటు హాస్పిటల్ కి తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడం జరిగింది.మిగతా వారికి గాయాలు రాజు,జ్యోతి,కావ్య, తిమ్మప్ప,నలుగురికి ప్రవేట్ హాస్పటల్ లో వైద్యం అందిస్తున్నారు. అట్టి సమాచారం తెలుసుకున్న మృతుల కుటుంబ సభ్యులు హాస్పటల్ కి పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది.

# ఐక్యమత్యం స్నేహ నిరతికి నిదర్శనం మొహమ్మద్ ప్రవక్త...

సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున...

కల్వకుర్తిలో ఘనంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు...

మొహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా 5 వేల మందికి అన్నదానం...




**కల్వకుర్తి,సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** ఐక్యమత్యం స్నేహ నిరతికి మొహమ్మద్ ప్రవక్త నిదర్శనమని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున అన్నారు. బుధవారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని అల్విజాన్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని అల్విజాన్ మస్జిద్ లో ముస్లీం యువకులు ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించి పట్టణ ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో భారీ ర్యాలీ కొనసాగింది.ఈ ఊరేగింపులో వేలాది మంది ముస్లీం సోదరులు పాల్గొన్నారు. అనంతరం మొహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు పురస్కరించుకొని ఆవాస్ కమిటీ లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం,ఎడ్మ సత్యం, లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో ఆరోగ్యవంతంగా ఉన్న 63 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకను పురస్కరించుకొని అల్విజాన్ మస్జిద్ కమిటీ, ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి మార్గంలో పయనించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. రక్త దానం ద్వారా సమాజానికి అండగా నిలవాలని ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడానికి మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రజా సేవా కార్యక్రమాలకు పోలీస్ శాఖ అనునిత్యం నిర్వాహకులకు తోడ్పాటునందిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 5000 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తాహేర్అలీ,అఖిల్, మహమూద్,రఫీ,బురాన్, గౌస్,లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు మాధవరెడ్డి,కృష్ణదేవ,కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షాహెద్,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఆవాస్ కమిటీ జిల్లా కన్వీనర్ సలీం,నాయకులు మక్బూల్, ఇంతియాజ్ ఖాన్, అంజద్ ఖాన్,ఖాదర్,సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నర్వ మహా ధర్నాలో రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంతారెడ్డి



**నర్వ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లచ్చింకాంతరెడ్డి పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత హామీలను ఇచ్చి రైతాంగానికి తీవ్ర నష్టానికి గురిచేస్తుందన్నారు, గత ఏడాదిలో రైతులకు రావలసిన సన్నవరి ధాన్యానికి సంబంధించిన 500 బోనాల డబ్బులు, ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు అన్నారు, రైతు రుణమాఫీ ఎవరయితే బంధువు తదితర ఉచిత హామీలను సకాలంలో నెరవేర్చలేక పోయిందన్నారు, నియోజకవర్గంలో ఎక్కడ ఉంటే ఎక్కడ రోడ్ల అభివృద్ధి ఏమాత్రం జరగలేదు గుంతల మయంగా ఉన్నాయన్నారు, ఆయా మండలాలలో భూమి పూజ లే తప్ప పనులను ప్రారంభించడంలో విఫలమయ్యారన్నారు, కళ్యాణ లక్ష్మికి తులం బంగారు పతకం ఏమైందన్నారు, ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేసారే తప్ప నిర్మాణంలో జాప్యం ఎందుకు జరుగుతుందన్నారు, అంతకంటే ముందు రామాలయం గుడిలో టెంకాయ కొట్టి అక్కడ నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి జెండాను ఆవిష్కరించారు, పీఎం మోడీకి పాలాభిషేకం చేశారు, ఎంపీ డీకే అరుణమ్మ చొరవతో రైలును నిలిపేందుకు అనుమతులు పొందారు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి ఎండగట్టారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ నాయకులు అజిత సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి నీరజ్ కుమార్, సీనియర్ నాయకుల ఆంజనేయులు, తో పాటు ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పంటల సాగు వివరాలు నమోదు ప్రక్రియ ప్రారంభం

– వ్యవసాయ విస్తీర్ణ అధికారి గణేష్...



**వెల్దండ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 10:** రైతులు ఖరీఫ్ సీజన్లో వారి వ్యవసాయ పొలాలలో సాగు చేసిన పంటల నమోదుకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించవలసిందిగా పెద్దాపూర్ గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారి గణేష్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు సాగుచేసిన పంటల వివరాల నమోదు ప్రక్రియలో భాగంగా పెద్దాపూర్ క్లస్టర్ పరిధిలో గల రైతులు పంటల నమోదు చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. రైతుల పట్టా పాస్ బుక్ లోని సర్వే నంబర్ల వారిగా సర్వే నిర్వహిస్తామని, ప్రతి రైతు సర్వేకు సహకరించాలని కోరారు. ఇందులో ప్రతి రైతు ఆయా సర్వే నంబర్లో గల సాగు చేస్తున్న పంటలను తప్పక నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

## 258 గ్రామాలకు 36 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేత

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తేది 11-09-2025 ఉదయం 8:00 గంటల నుండి 12-09-2025 రాత్రి 8:00 గంటల వరకు మొత్తం 36 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వహక అభియాంత డి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. క్రిస్టియన్ పల్లీ , మహబూబ్నగర్ దగ్గర 1200ఎంఎం పైపులైన్ నేషనల్ హై వే రోడ్డు విస్తరణ లో భాగంగా పైప్ లైన్ మార్చడం జరుగుతుంది కావున పని పూర్తి కావడానికి సుమారు 36 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది. ఈ కారణంగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ కి పాక్షికంగా, మన్యంకొండ నీటి శుద్ధకరణ ప్లాంట్ నుండి వెల్లె మహబూబ్నగర్, నారాయణపేట జిల్లాలోని 258 గ్రామాలకు, నారాయణపేట, మక్తల్ మరియు దేవరకద్ర పురపాలకలుకి పూర్తి గా నీటి సరఫరాలో అంతరాయము కలుగును. కావున ప్రజలందరూ సహకరించగలరని కోరారు.

## మాచన్ పల్లి యూరియా స్టాక్ పాయింట్లు ను పరిశీలించిన

జిల్లా ఎస్పీ డీ. జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 10.** యూరియా స్టాక్ పాయింట్గా ఉన్న మాచన్ పల్లి రైతు వేదికను బుధవారం నాడు జిల్లా ఎస్పీ డి. జానకి ప్రత్యక్షంగా సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా అక్రమ రవాణా లేదా నిల్వ చేసే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.రైతులు నేరుగా అధికారులను సంప్రదించి తమ అవసరాలను తెలియజేయాలని రైతులు ఎవ్వరు అనవసరంగా దళారులను మధ్యవర్తులను నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 13న,ఉచిత హియరింగ్ క్యాంప్




**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 10** ప్రజా జ్యోతి జిల్లా కేంద్రంలోని ప్రశాంతి స్పీచ్ హియరింగ్ క్లినిక్ (హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ నల్లవెల్లి రోడ్డులో) ఈ నెల13న (శనివారం) ఉచిత స్పీచ్ మరియు హియరింగ్ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్లు క్యాంప్ నిర్వాహకులు ప్రశాంతి కందుకూరి, సీనియర్ ఆడియాలజిస్ట్,స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్ట్ ఒక ప్రకటనలో తెలిపారు.చిన్న పిల్లల్లో వినికిడి, మాటలు సరిగ్గా రాకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉదయం 10:0 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు క్యాంప్ నిర్వహిస్తున్నామని ఈ ఉచిత క్యాంపుకు ద్వారా సమస్యను పరిష్కారం చేసుకోవాలని కోరారు. 9059603754-8555919530 నెంబర్లకు ఫోన్ పేరు చేసి నమోదుచేయించుకోవాలని కోరారు.

# జర్నలిస్టులకు ఆరోగ్యం చాలా ముఖ్యం






**-ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకం**
**-ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి**
**-జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి**
**-జిల్లా ఎస్పీ గాక్వాడ్ వైభవ్ రఘునాథ్**
**-ప్రయివేట్ ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు 40% రాయతి కల్పించాలి**
**-జిల్లా అధ్యక్షుడు పి.విజయ్ కుమార్**

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** జర్నలిస్టులకు ఆరోగ్యం ముఖ్యమని ఎమ్మెల్యే . కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్లో టి.యు.డబ్ల్యూ.జె (ఐజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజానికి సేవచేసే జర్నలిస్టులకు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని జర్నలిస్టు వృత్తి సమాజంలో ఎంతో బాధ్యతాయుతమైనదని ప్రజల సమస్యలను పరిష్కరింప చేయడంలో వారి పాత్ర కీలకమని, అలాంటి జర్నలిస్టులు ప్రజా సేవ చేయాలంటే ఆరోగ్యం ముఖ్యమని అన్నారు. మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన ఐజేయూ యూనియన్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. గుండెకు సంబంధించిన పరీక్షలు తప్పక చేసుకోవాలన్నారు. జర్నలిస్టులు ప్రజల కోసం సేవ చేయాలంటే ముందు వారి ఆరోగ్యమే ప్రధానమని అన్నారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జర్నలిస్టులు నికార్సైన వార్తలివ్వాలని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు తనకు మధ్య వారధిలా పని చేస్తు అనునిత్యం వార్తల సేకరణ లో ఉండే జర్నలిస్ట్?లు తమ ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లే జర్నలిస్టులకు ప్రత్యేక ఒపీని ఏర్పాటు చేయడానికి డాక్టర్లతో మాట్లాడుతానని ఆయన అన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలోని ద్విచక్ర వాహనాలునడిపే జర్నలిస్టులకు హెల్మెట్ లను ఉచితంగా అందజేస్తామని అన్నారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, శరీరం కూడా ఒక ఆర్గానిక్ యంత్రం లాంటిదని. పరీక్షలు అవసరమని, ఈసీజీ,టుడీ ఇకో,రక్త పరీక్షల లాంటి బేసిక్ పారామీటర్స్ చూసుకోవాలన్నారు. ఒత్తిడితో కూడిన ఈవృత్తిలో ఆహారపు అలవాట్లు,దినచర్య అలవర్చుకోవాలని అన్నారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయూ సభ్యులను, యశోద ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. తాము కూడా పోలీస్ సిబ్బందికి అమ్రాబాద్ లో మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయనున్నామని హెల్త్ క్యాంపులో జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. నాగర్ కర్నూల్ జర్నలిస్టులకు తనకు మంచి అనుబంధం ఉందని వారి కార్యక్రమాలకు విరివిగా హాజరవుతున్నట్లు తెలిపారు. రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్ రావు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సుకు కష్టపడే జర్నలిస్టులు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ చొరవతోని ఇలాంటి కార్యక్రమాలు కొనసాగడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, జర్నలిస్టులందరూ ఆరోగ్యంగా ఉంటూ సమాజానికి ఆరోగ్యకరమైన వార్తల అందించాలని, ఒకప్పటి జర్నలిజానికి,నేటి జర్నలిజానికి మార్పు వచ్చిందని, పోటీ తత్వం పెరిగిందని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ సూచన మేరకు యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మధ్య సోషల్ మీడియా ప్రాబల్యం ఎక్కువైందని నిజాలు తెలియకుండా వార్తలను వ్యాప్తి చేస్తున్నారని,జర్నలిజం నైతిక విలువలను కాపాడుకునేందుకు ఇంతకుముందే జర్నలిస్టులకు శిక్షణాతరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. జర్నలిస్టులకు ప్రతి మూడు, నాలుగు మాసాలకు వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు,క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పి. విజయకుమార్ మాట్లాడుతూ ఆరోగ్య శిబిరానికి మంచి స్పందన లభించిందని, దాదాపుగా 400 మందికి పాత్రికేయులు తమ కుటుంబాలతో హాజరై వైద్య శిబిరంలో సేవలను వినియోగించుకున్నారని అన్నారు. పాత్రికేయులకు ఇలాంటి కార్యక్రమం తొలిసారిగా నిర్వహించడం జరిగిందని,అందుకు కృషి చేసిన రాష్ట్ర తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి,అధ్యక్షుడు విరాహత్ ఆలికి, జిల్లా కార్యదర్శి మధు గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జర్నలిస్టుల ఓపి చికిత్సకు ప్రత్యేక పి.ఆర్.ఓ ను ఏర్పాటు చేసి,ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత ఓ.పి తోపాటు మెడికల్ షాపులలో ఔషధాలకు,టెస్టులకు 40% రాయితీ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేను కోరారు. జిల్లా వైద్యాధికారి రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో జర్నలిస్టులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని, జర్నలిస్టుల ఆరోగ్య సమస్యలపై వైద్యశాఖ కృత నిశ్చయంతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. శిబిరంలో మొత్తం 500 మంది జర్నలిస్టులు, కుటుంబ సభ్యులకు పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పెట్టుకున్నామని ఆయన తెలిపారు. శిబిరానికి సహకరించిన మలక్ పేట్ యశోద ఆస్పత్రి, జయ కృష్ణ హాస్పిటల్, గ్యాస్ట్రో అండ్ లివర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,శ్రీ నేత్రాలయ హాస్పిటల్ యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. యశోద ఆసుపత్రి డాక్టర్ శ్వేత మాట్లాడుతూ జర్నలిస్టులు తమ వృత్తి నిర్వహణతో పాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా ప్రతినిత్యం బీపీ,షుగర్ వంటి టెస్టులను ఎప్పుడూ చేయించుకుంటూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జే ఐజేయూ జాతీయ నాయకులు సుదర్శన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పి. వెంకటస్వామి, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కన్నయ్య,కార్యవర్గ రాష్ట్ర సభ్యులు శ్యాం, తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి,నాయకులు కందికొండ మోహన్, కొండ కింది మాధవరెడ్డి,హకిం కిషోర్, వెంకటస్వామి, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజేందర్ గౌడ్, అచ్చంపేట తాలూకా అధ్యక్షుడు సాయిబాబు, కల్వకుర్తి తాలూకా కార్యదర్శి శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ మల్లేష్, శ్రీశైలం,జయప్రసాద్, డాక్టర్ సలీం, డాక్టర్ దిలీప్ రెడ్డి,యశోద ఆసుపత్రి కో- ఆర్డినేటర్ శ్రీధర్, రవీందర్ రెడ్డి,శ్రీను బాబు,స్ఫూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సి.పీ. రాధాకృష్ణన్ గారికి హార్ధిక శుభాకాంక్షలు

**బిజెపి రాష్ట్ర నాయకుడు కురువ చిన్న మల్లయ్య**





**చిన్నంబావి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** భారతదేశ 15వ ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సి.పీ. రాధాకృష్ణన్ గారికి చిన్నంబావి మండల మరియు కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజల తరపున హార్ధిక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామని బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సి.పీ. రాధాకృష్ణన్ గారి అసలు పేరు చంద్రాపురం పొన్న స్వామి రాధాకృష్ణన్ అని, 1957లో తమిళనాడులో జన్మించిన ఆయన 16 ఏళ్ల వయసు నుంచే ఆర్ఎస్ఎస్, జనసంఘ్ సంస్థల్లో పనిచేస్తూ ప్రజా సేవలో కొనసాగారని గుర్తు చేశారు. 199899లో కోయంబత్తూరు నుంచి బిజెపి పార్టీ తరఫున ఎంపీగా విజయం సాధించిన ఆయన, 200407 వరకు తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారని తెలిపారు. తదుపరి కాలంలో 2023లో జార?ండ్ గవర్నర్గా, 2024లో తెలంగాణ గవర్నర్గా అదనపు బాధ్యతలు నిర్వర్తించిన రాధాకృష్ణన్ గారు, అదే సంవత్సరం జులైలో మహారాష్ట్ర గవర్నర్గా నియమితులయ్యారని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన ఆయన నీతి, నిజాయితీ, నిబద్ధతకు మారు పేరు అని, ఎలాంటి సమస్యలనైనా సామరస్యంగా పరిష్కరించే నైపుణ్యం ఉన్న వ్యక్తిగా గుర్తింపు పొందారని చిన్న మల్లయ్య అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు బీసీ వర్గానికి చెందిన రాధాకృష్ణన్ గారిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీఏ తరపున ప్రకటించడం గర్వకారణమని, అత్యధిక ఓట్లతో గెలుపొందడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సి.పీ. రాధాకృష్ణన్ గారికి మరియు బిజెపి పార్టీకి చిన్నంబావి మండల, కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని కురువ చిన్న మల్లయ్య అన్నారు.

## హనుమాన్ ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజ

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ పట్టణంలోని తిలక్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి శివ శ్రీ రామగిరి చంద్రకాంతయ్య ఆధ్వర్యంలో ఉదయం నుండి అర్చన, అభిషేక, వస్త్రాలంకణన, పుష్పం ధారణ, అష్టోత్తరాలు, హారతి, ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వితరణ వంటి పూజాది కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని చాటిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్ :** భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. నేరడిగొండ మండలం తేజపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఐలమ్మ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రజక సంఘం సభ్యులతో కలిసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వస్తువులపై. జీఎస్టీ ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తు పాలాభిషేకం

**నర్వ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** మన పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు శ్రీ మతి డీకే అరుణమ్మ కృషి ఫలితంగా నూతనంగా మంజూరైన మహబూబ్ నగర్. క్రిష్ణ. రైల్వే స్టాప్ ల కారణంగా ప్రజలకు మరింత రైల్వే సేవలు అందుతాయి అని పేర్కొంటూ "భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యం గౌరవనీయులైన దేశ ప్రధాని శ్రీ నరేందర్ మోడీ గారికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ నిర్మల సీతారామన్ గారికి మరియు మన మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు గౌరవనీయులు శ్రీ డీకే అరుణమ్మ గారికి పాలాభిషేకం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పసుల నీరజ్ కుమార్,.మాజీ సర్పంచ్ సంధ్య ఆంజనేయులు గారు.., మాజీ సర్పంచ్ వేంకటేశ్వర్ రావు,.అమరచింత మండల అధ్యక్షురాలు మంగ లావణ్య అమరచింత మండల ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి, మరికల్ మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ గారు.,గంగాధర్, రిటైర్డ్ టీచర్స్ చిత్తనూర్ భాస్కర్ రెడ్డి గారు మరియు ఉందేకోడ్ రాజేందర్ కుమార్ నర్వ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్, నర్వ మండల కోశాధికారి నాగన్నగారి యాదవ రెడ్డి, నర్వ మండల



మాజీ ప్రధాన కార్యదర్శి రాంపూర్ నరసింహ మరియు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు... మోర్చాల అధ్యక్షులు బీజేవైఎం నాయకులు.., బిజెపిసీనియర్ నాయకులు బిజెపికార్యకర్తలు తదితరులు పాల్గొనీ ఇట్టి కార్యక్రమంను విజయవంతం చేశారు.

# సమాజానికి ఉత్తమ పౌరులను అందించే బాధ్యత ఉపాధ్యాయులదే:

ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన వేడుకలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏఎంఓ దూకుడు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దూకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజానికి ఉత్తమ పౌరులను అందించే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని అన్నారు. ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి మరేదీ లేదని విద్యార్థులకు నాణ్యమైన అందిస్తూ మండలాన్ని జిల్లా స్థాయిలో అగ్ర భాగాన నిలుపుదామని పిలుపునిచ్చారు. టీఎస్ సిపిఎస్ఇయు జిల్లా ప్రధాన కార్యదర్శి కేయం చంద్రకాంత్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులను భారత దేశ భావి పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. అయితే, సిపిఎస్ విధానం కారణంగా ఉపాధ్యాయులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టి ఉపాధ్యాయులకు జీవిత చరమాంకంలో ఆర్థిక భద్రత కల్పించాలి అని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే యం నారాయణ మాట్లాడుతూ మహమ్మదాబాద్ మండలాన్ని విద్యాపరంగా అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్న ఉపాధ్యాయులందరికీ




హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉపాధ్యాయులకు నష్టం చేకూర్చే సిపిఎస్ విధానాన్ని అంతమొందించి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరతామని ఈ విషయంలో ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజు నాయక్, మండల ఎంఎన్ఓ సురేందర్ రెడ్డి, జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హెచ్ఎం ఎండి సమీ, పిఆర్ టియు టీఎస్ మండల అధ్యక్షుడు బీజం భీమ్ రెడ్డి, మండల కార్యదర్శి పి శ్రీను, గడ్డం వెంకటేష్, రాము, పాండు, విజయ్ కుమార్ గౌడ్, రవీందర్ రెడ్డి, షంషీర్, ఉపాధ్యాయినీలు గీతా, మంజుల, మండల బీసీ సంఘం అధ్యక్షుడు ఎన్ వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

**నిర్మల్** : నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆమె చేసిన పోరాటాన్ని, భూమికోసం భుక్తి కోసం రజకారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన ఆమె స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

**వేములవాడ** : రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఐలమ్మ ఒక గొప్ప పోరాట యోధురాలని

## బంగారం ధరల పెరుగుదలతో అప్పుల బాధ

**సిరిసిల్ల** : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఓగులాపూర్ గ్రామానికి చెందిన 53 ఏళ్ల ముందరాయి సత్యం, అవుసుల పని చేస్తూ సిద్దిపేటలో కుటుంబంతో నివసిస్తున్నాడు. బంగారం ధరలు విపరీతంగా పెరగడంతో పనిలేక, అప్పుల బాధతో, కుటుంబ పోషణ భారమై గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు విచారణ ప్రారంభించారు.

## బీఆర్ఎస్ అండగా ఉంటుంది:

**ఖానాపూర్** : ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్ ఛార్జ్ జాన్సన్ నాయక్, అనారోగ్యంతో మృతి చెందిన పెంబి మండలంలోని అంకెన గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మానవ అక్రమ రవాణ నిర్మూలించడం అందరి బాధ్యతజి

-ఎమ్ ఈ ఓ భాస్కర్ రెడ్డి




**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి** మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చని ఎమ్.ఈ.ఓ భాస్కర్ రెడ్డి అన్నారు.ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మరియు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎమ్.ఈ.ఓ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య అని, దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు,మహిళలు ఎక్కువ గురిఅవుతున్నారని, ప్రజలతో, విద్యార్థులతో సన్నిహితంగా ఉండి వారికి అవగాహనా కల్పించాలని, ముఖ్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్స్ లో అవగాహనా కల్పించాలన్నారు. సైబర్ ట్రాఫికింగ్ చాలా వేగంగా విస్తరిస్తున్న జఠిలమైన సమస్య అని,ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను పిల్లలకు తెలియజేయాల ని అన్నారు. సమాజంలోని అనేక సమస్యలకు ఆర్థిక కారణలాతో పాటు, సామజిక కారణాలు దోహదం చేస్తాయని,మన చుట్టుపక్కల ఉండే వాళ్ళ ట్రాఫికెర్స్ టార్గెట్ చేసి,మాయ మాటలు చెప్పి ఉద్యోగం, సినిమా అవకాశం అంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్నారని,మన జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు అందరు అవగాహనతో,అప్రమత్తం చేయడంతో దీన్ని నిర్మూలించవచ్చని అన్నారు మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చని,ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు దీని బారిన పడుతున్నారని ముఖ్యంగా యువత, పిల్లలు ఆకర్షణకు గురై, పట్టణాలకు వచ్చి వ్యభిచార గృహాలలో అమ్మ బడుతున్నారని ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 30 వేల మంది అమ్మాయిలను, మహిళలను కాపాడడం జరిగిందని,ఇందులో చిన్న పిల్లలు, యువతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని,సైబర్ ట్రాఫికింగ్ ద్వారా అక్రమ రవాణా చాలా పెరిగి పోయిందని ముఖ్యంగా విద్యార్థులు అనవసరమైన ఆప్స్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారని జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న సిబ్బంది ఈ విషయాలపై అవగాహనా పొంది ఇతరులకు అవగాహనా కల్పించాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖా అధికారి భాస్కర్ రెడ్డి, లత మరియు ,ప్రజ్వల, అసిస్టెంట్ కోఆర్డినేటర్ మిథాలి రాజ్, శ్రీలత,రాధిక, జిల్లా స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావు బాసర పర్యటన

**ముథోల్** : బాసర మండలంలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు శ్రీ భోస్లే నారాయణ్ రావు పటేల్ చేత స్వాగతం అందుకున్నారు. మంత్రి బాసరలో వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించి, ట్రిబుల్ ఐటీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం, బాసరలో 30 పడకగదుల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు.